Reg. No. 1118.
విడిపత్రిక ఒక అణా.
ఆంధ్రపత్రిక
316474
Founder: K. NAGESWARA ROW
VOL 32· THE ANDHRA PATRIKA MADRAS, FRIDAY, 25-5-1945 No. 45

బ్రిటిష్ ప్రధానమంత్రిపదవికి చర్చిల్ రాజీనామా

జూన్ 15 తేదీతో పార్లమెంటు రద్దు

తిరిగి మంత్రివర్గాన్ని ఏర్పాటుచేయుమని చర్చిల్ కు జార్జిరాజు ఆహ్వానం

లండన్, మే 23: బ్రిటిషు ప్రధాని చర్చిలు తన పదవికి రాజీనామా ఇచ్చినారు. నేటి మధ్యాహ్నం రాజును సందర్శించిన వెనుక ప్రభుత్వ కార్యాలయంనుంచి ప్రధాన మంత్రి రాజీనామా ఇచ్చినట్లు అధికార ప్రకటన వెలువడింది.

ఆ తరువాత చర్చిల్ మళ్లా రాజును చూచినారు. పార్లమెంటు ఎన్నికలు జరిగి కొత్త మంత్రివర్గం ఏర్పడే వరకూ, రాజు కోరికను అనుసరించి చర్చిల్ మళ్లా మంత్రివర్గాన్ని ఏర్పాటు చేస్తారు. ఇప్పటి పార్లమెంటు 15 వ జూనున రద్దు అవుతుంది. జూలై 5 వ న ఎన్నికలు జరుగుతవి.

రాజు చర్చిలు రాజీనామాను అంగీకరించి తిరిగి ప్రధానిగా నియమించి కొత్త ప్రభుత్వమును ఏర్పాటు చేయవలసిందిగా కోరినారని ప్రభుత్వ కార్యాలయం నుంచి వెలువడిన ప్రకటన తెలుపుతూవుంది.

సంకీర్ణ మంత్రివర్గానికి స్వస్తి

చర్చిలు రాజీనామాతో సంకీర్ణ జాతీయ ప్రభుత్వ అధ్యాయం ముగిసింది. వచ్చే మంగళవారం చర్చిలు తన కొత్త మంత్రివర్గంతో పార్లమెంట్ సమావేశానికి హాజరవుతారు.

తన మంత్రివర్గాన్ని ప్రభుత్వ యంత్రాన్ని పునర్నిర్మించటంలో చర్చిల్ చేయవలసిన పని చాలావుంది. ప్రభుత్వాన్ని రద్దు చేయటంలో నలుగురు కార్మిక మంత్రులు అట్లీ, బెవిన్, మారిసన్, డాల్టన్ పోయినారు. కోశాధ్యక్షులు సర్ జాన్ ఆండర్సన్, యుద్ధ శాఖామంత్రి సర్ జేమ్సు గ్రిగ్, పునర్నిర్మాణ శాఖామంత్రి లార్డ్ వూల్టన్, సప్లయిమంత్రి మంకటన్, యుద్ధ పరికరముల తయారీ మంత్రి లార్డు బెవర్బ్రుక్ వీరు మాత్రం చర్చిల్ కొత్త మంత్రివర్గంలోనూ వుంటారు. (2 వ పేజీ)

ట్రీస్టీసమస్యా పరిష్కారానికి మార్షల్ టిటో సూచన

యుగస్లావియా, బ్రిటన్, అమెరికా ప్రభుత్వాల మధ్య సంభాషణలు

అజ్ఞాతమైన కార్యాలయం, మే 24: ట్రీస్టీసమస్య తాత్కాలిక పరిష్కారానికి మార్షల్ టిటో కొన్ని ప్రతిపాదనలు చేసినట్లు రాయిటర్ ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నారు. సామరస్యంగా పరిష్కరించాలనే సంకల్పానికి ఇది సూచనగా మిత్రపక్షాలు భావిస్తున్నవి. ట్రీస్టీలో సైనికపరిపాలనస్వరూపం ఏమీ తెలియ లేదు.

యుగస్లావియా ప్రజాతంత్ర ఫెడరల్ ప్రభుత్వానికి, బ్రిటన్, అమెరికాలకూ మధ్య రాజీసంభాషణలు సాగుతూ వున్నట్లు రాయిటర్ డిప్లమాటిక్ విలేఖరి వ్రాస్తున్నారు. కొత్తపరిస్థితులు, సైనికంగా గాని, రాజకీయంగా గాని ఏర్పడినట్లు కనిపించుటలేదు. సంభాషణలు కొంతకాలం సాగవచ్చు.

ఇరాక్ బ్రిటన్ దేశాల సంబంధ బాంధవ్యాలు

బాగ్దాద్, మే 22: ఇరాక్ బ్రిటన్ సంబంధ బాంధవ్యాలు ఒడంబడిక విషయమై ప్రస్తుత పరిస్థితులలో మార్పు లేమీ ఉండవనీ, ఈ విషయంలో బ్రిటన్ ఏమీ అడగలేదనీ, యుద్ధం పూర్తి అయినాక ఈ విషయమై ఆలోచిద్దామని తాము అను కొంటున్నారనీ ఇరాక్ ప్రధానమంత్రి హమీదీ ఆలీపాచాచి ఇవ్వాళ పార్లమెంటులో ప్రకటించాడు.

మౌలానా అజాద్ అస్వస్థత

బాంకురా మే 22: ఇచ్చట నిర్బంధములో వున్న కాంగ్రెస్ మహాసభాధ్యక్షులు మౌలానా అబుల్ కలామ్ అజాద్ గారు పన్నునొప్పివల్ల బాధపడుచున్నారు. ఒక దంత వైద్యుడు వారికి చికిత్స చేయుచున్నాడు. (అ. ప్రె.)

బ్రిటిష్ కార్మికపక్షం విదేశాంగ విధానము

బ్లాక్‌పూల్‌సభలో ఎర్నెస్ట్ బెవిన్ వివరణ

"సుంకముల విషయంలో సామ్రాజ్యాభిమానం యథావిధిగానే వర్తించుతూ ఉండాలి"

బ్లాక్‌పూల్, మే 23: ఇకముందు రాబోయే అయిదు సంవత్సరాల వరకు ఇంగ్లండులో కార్మిక పక్షవర్గమే మంత్రి పదవులను వహించి ప్రభుత్వాధికారం చెలాయించగలదు. ఈ కొత్త కార్మిక పక్ష మంత్రివర్గము అవలంబింప దలంచిన విదేశాంగ వ్యవహార ధోరణి ఎట్టిదో నిర్వచింప బడెను. దానిలో నాలుగు ముఖ్యాంశములు ఉన్నాయి. (1) పెద్ద సామ్రాజ్యాలకి కేంద్రస్థాన మైన చోట, ప్రభుత్వం ఉండాలి (2) బ్రిటిష ప్రభుత్వము అమెరికా, ఇంగ్లాండు, రష్యాల పరస్పర సహకార భావమును సాధించుటయే ముఖ్యోద్దేశముగా వ్యవహరించాలి. (3) చిన్న రాజ్యాలను తన అంగబలంగా చేర్చుకొని వాటిని యితర పెద్దరాజ్యాలమీద బ్రిటను ప్రయోగించకూడదు. (4) అయిరోపాఖండమునకు సంబంధించిన సమస్యల నన్నింటిని, సంఘ సత్రి మహాసభలో పరిష్కరించాలి.

ఈ విషయముల నన్నింటిని కార్మిక పక్షమంత్రిగా చర్చిలుగారి సంకీర్ణ మంత్రివర్గంలో వున్న ఎర్నెస్టు బెవినుగారు బ్లాకుపూలు నగరంలో సమావేశమైన బ్రిటిషు కార్మిక పక్ష వార్షిక సభలో వివరించి చెప్పారు. ఆయన ఆ సభలో ఉపన్యసించుచుండిన సమయంలోనే చర్చిలుగారు తమ ప్రధానామాత్య పదవికి తమ రాజీనామాను రాజుగారివద్ద దాఖలు చేశారు.

ప్రతినిధుల ఆమోదం

కార్మికపక్షం పక్షానవచ్చి 1100 మంది ప్రతినిధులు పైచెప్పిన వ్యవహార ప్రణాళికను ఏకగ్రీవంగా ఆమోదించారు. రాబోయే పార్లమెంటు ఎన్నికలయందు ఆ ప్రణాళికనే తమ దీక్షాసంకల్పంగా ప్రచారం చేసి కార్మికపక్షమువారు ఎన్నికలయందు పోటీచేయ దలంచుచున్నారు.

జర్మని తిరిగి యుద్ధ సన్నద్ధము కావటంగాని అందుకుగాను తన బలగమును వృద్ధిచేసికొనకుండా జర్మనీని అణచివేయవలెనే గాని, జర్మనీలోనున్న 6 కోట్ల ప్రజలను నిర్మూలింపగా పనిపాటలు లేకుండా ఉంచుటకు వీలులేదు. అని బెవినుగారు అన్నారు.

రష్యాదేశంలోని వస్తుసంపద యావత్తు ప్రజా సామాన్యమునకు వినియోగపడు నట్లుగా ప్రభుత్వము వశపరచుకొని నిర్వహిస్తోంది. అమెరికా సంయుక్తరాష్ట్రములలో వ్యాపార పరిశ్రమలన్నియు ప్రయివేటు ఆసాములు హక్కుభుక్తములలో ఉన్నవి. ఒకటి సమష్టిపద్ధతి రెండవది వ్యష్టిపద్ధతి ఈ రెండురాజ్యాల తత్వములకు మధ్యస్థంగా ఇంగ్లాండు ఉన్నది. మనదేశ వస్తుసంపద ప్రజలసమష్టి వినియోగమునకు ఉపకరించే లాగున మనము క్రమేణ సమష్టి సాంఘిక సూత్రమునే అనుసరించాలి.

రష్యాపై దండయాత్ర

తూర్పున ఉన్న కొన్ని రాజ్యాలలో మనము స్థానబలమును సంపాదించి రష్యామీదకు దండెత్తుతామనే అపోహ ప్రజల మనస్సులలో ఉంది. లేదా ఆ తూర్పు రాజ్యాలనే రష్యావారు వినియోగించుకొని మనమీదకు వస్తారనే భయం కూడా ఉండవచ్చు. ఈ విధంగా అనుమానం, అవిశ్వాసం కలుగుటకు కారణ (2 వ పేజీ చూడుడు)

జూలై 5 వ తేదీన పార్లమెంట్ ఎన్నికలు

కన్సర్వేటివ్‌ల తరఫున 600 మంది అభ్యర్థులు

లండన్, మే 24: జూలై 5 వ న బ్రిటన్‌లో సమస్త ఎన్నికలూ జరుగుతవి. ఓటర్లందరూ ఆనాడు పార్లమెంటుకు ప్రతినిధులను ఎన్ను కొంటారు. జూలైన 27 న అభ్యర్థుల జయాపజయాలు వెల్లడి అవును.

పదేళ్ల ప్రాయమున్న ఇప్పటి పార్లమెంటు రాజ శాసనంవల్ల జూన్ 15 వ రద్దు కాబడు ననే ప్రకటన వెంటనే ఈ వర్తమానం తెలియ వచ్చింది.

అయిదేళ్లు సాగిన సంకీర్ణ మంత్రి వర్గాన్ని నిన్నటితో ముగించిన చర్చిలు జూను 15 వరకు అంటే ఈ మూడు వారాలకోసమూ 'సంరక్షక' ప్రభుత్వం ఏర్పాటు చేసే పనుల్లో ఉన్నాడు.

ప్రభుత్వం ఏర్పరచే పనిని నిన్న రాజు చర్చిలుకు వప్పగిస్తుండగా లేబరుపార్టీ యను కాంగ్రెసు జనరల్ కవున్సిలు, లేబరుపార్టీ ఈ కార్యవర్గం ఎన్నికల సన్నాహాలు ఉమ్మడిగా నిర్ణయిస్తూ ఉన్నవి.

ఎన్నికల నడుమ 17 రోజులపాటు ఉంటుంది. సంరంభం ఎంతో ఉగ్రంగా ఉంటుందని అందరూ అనుకుంటున్నారు.

మొత్తం సుమారు 1500 మంది అభ్యర్థులు ఎన్నికల్లో పోటీచేస్తారు. వీరిలో యువకుల బాహుళ్యం ఉన్నది. ఇప్పటికి 1357 మంది అభ్యర్థులు గా నమోదై ఉన్నారు. కన్సర్వేటివ్ పార్టీ అభ్యర్థులు 600 మంది, లేబర్ పార్టీ వారు 500 మంది లిబరల్సు ఓ. 300 మంది పోటీచేస్తారు.

చర్చిల్ తాత్కాలిక మంత్రివర్గపు ఏర్పాటును ఆది సోమవారాలకు పూర్తి చేస్తాడు. సోమవారంనాడు పార్లమెంటు సమావేశ వేళకు అపూర్వమైన ఉద్రేకం ప్రబలి ఉంటుంది. రద్దయే ముందు పార్లమెంటులో ఉద్దండులలో కూడిన ప్రతిపక్షంవారు నిజంగా ఆవేశాన్ని వికృతం చేస్తారు. బ్రిటన్ సంగ్రామం చేత చర్చిల్ ఇవంతా రుచి మరిగిన వానివలెనే హుషారుగా కన్పిస్తున్నాడు.

కార్మిక మంత్రులు ఇవాళ లండన్ వస్తారు. వచ్చి తమ తమ శాఖల్లో నిలిచిపోయిన ముఖ్య విషయాలు తేల్చివేసి వారాంతాన ప్రధానివద్ద సెలవుపుచ్చుకొని సోమవారంనాడు బకింగ్హాం ప్రాసాదంలో రాజుకు అధికార ముద్రికలు ఇచ్చివేస్తారు.

[illegible] ఎన్నికల్లోకల్లా [illegible] పార్టీవారు లిబరల్సు.

రద్దయేలోగా పార్లమెంటు 11 రోజులే పనిచేస్తుంది. అవసర వ్యవహారాలు తేల్చుతుంది.

అయితే ఎన్నికలు జూలై 5 నా 11 నా అనేది ఇంకా తేలవలసి ఉన్నది.

బ్రిటిష ఎన్నికల్లో మూడు పార్టీలు వారు ముఖ్యం పెద్దరికాన పోటీచేస్తున్నారు. ఈ ముగ్గురిలో [illegible]

ఫ్రీడెన్బర్గ ఆత్మహత్య

ఫ్రీడెన్బర్గ, మే 23: జర్మనీలో అస్మిరలు డోయెనిట్జ్ స్థానే సర్వ సేనాధిపత్యం వహించిన అడ్మిరల్ జనరలు హాన్సు మన్ ఫ్రీడెన్బర్గ ఆత్మహత్య చేసుకొన్నాడు.

జర్మనీ లొంగిపోయినట్లుగా వ్రాసి యివ్వబడిన శరణాగతి పత్రముమీద ఇతడుకూడా సంతకము చేసియుండెను.

గొప్ప రాజ్యముల వీటో అధికారము

ఫ్రిస్కోలో ఏకీభావము కుదిరినది

వివిధములకు ప్రధాన వివాద కారణముతొలగినది

శాన్ ఫ్రాన్సిస్కో, మే 23: 'గొప్ప రాజ్యముల వీటో అధికారముల విషయమై ప్రస్తుత సమయమున జరుగుచున్న తీవ్ర వాదోపవాదములకు ప్రధాన కారణములలో నొకదానిని తొలగించు సూత్రముపై బ్రిటిషు, రష్యన్, అమెరికను రాయబార వర్గ నాయకుల మధ్య యిప్పుడు ఒడంబడిక కుదిరినదని నమ్మకముగా తెలియుచున్నది.' అని రాయిటర్ ప్రత్యేక విలేఖరి పాల్ స్కాట్ రాంకిను తెలుపుచున్నాడు.

ఈ సూత్రము ననుసరించి 'భద్రతా సంఘము'వారు అంతర్జాతీయ సంఘర్షణకు కారణం కాగలదే తగాదానుగాని, ఏ పరిస్థితినిగాని అసలు వోటులేకుండానే విచారింప గలరు. కనుక భద్రతా సంఘంవారు తమ చర్చలను, పరిశీలనమును ఆధారము చేసికొని సలహాలు గావింపగడంగు సమయమున మాత్రమే ఒకానొక గొప్ప రాజ్యము వీటో అధికారమును ఉపయోగించు ప్రమేయమును కలుగును.

చిన్నరాజ్యములవారి శోభను సమర్థించి, ఈ విషయమును స్పష్టీకరించు ప్రకటన యొకటి యిప్పుడు తయారు చేయబడుచున్నది. 5 పెద్ద రాజ్యములవారు నేటి సభలోనో, రేపటి సభలోనో ఈ ప్రకటనముపై నిర్ణయము గావింతురని తెలియుచున్నది.

ఫ్రిస్కోసభలో ట్రూమెన్ ఉపన్యాసము

వాషింగ్టన్ మే 23: శాన్ ఫ్రాన్సిస్కో సభ ఆఖరు జరిగెడు సమావేశములో ఉపన్యసింప అమెరికా అధ్యక్షులు ట్రూమెన్ గారు శాన్ ఫ్రాన్సిస్కో వెళ్లెదరని మంత్రి స్టెటినియస్ గారు ప్రకటించెను.

తిరువాంకూరు దివానుగారి [illegible]

కన్యాపురి, మే 24: [illegible] కమిషనరుగా [illegible] ఉన్న శ్రీ పి. [illegible] నాయుడుగారిని శ్రీ [illegible] నాయుడుగారి స్థానే నియమించినట్లు అధికారపత్రిక ఇవాళ ప్రకటించింది. [illegible]

కార్మికపక్షం అధికారానికివస్తే ఇండియా ఆఫీసుకు ఉద్వాసన

'భారతీయులకు దఫాలువారీగా బాధ్యత ఒప్పగిస్తాము'

కార్మికపక్ష సమావేశంలో బెవిన్ ప్రసంగం

బ్లాక్‌పూల్, మే 23: కార్మిక పక్షం అధికారంలోకివస్తే ఇండియా ఆఫీసును మూసివేసి ఆ దేశపు వ్యవహారాలను చూసే బాధ్యతను డొమినియన్ల ఆఫీసుకు అప్పగిస్తాము. డొమినియన్ల ఆఫీసు ఇకనుంచీ కామన్వెల్తు ఆఫీసు అని పిలువ బడుతుంది.

అట్లాజరిగితే తాము వైట్‌హాల్‌నుంచి పరిపాలింపబడటం లేదన్నభావం భారతీయులలో కలుగుతుందని నానమ్మకం. ఏమ్మట ఇక్కడ్నుంచి పరిశ్రమలలోనూ ఇతర విషయాలలోనూ ప్రవీణులైన వారిని కొందరిని అక్కడికి పంపి ఆ దేశాభివృద్ధికి తోడ్పడుతాము. అని బెవిన్ కార్మికపక్ష సమావేశంలో తమ విదేశాంగ విధానాన్ని వివరించే సందర్భంలో భారతదేశాన్ని గురించి అన్నాడు.

బెవిన్ ఉపన్యాసపు పూర్తి పాఠం

భారతదేశాన్ని గురించి బెవిన్ చేసిన ఉపన్యాసపు పూర్తి పాఠం ఇది.

భారతదేశం అనేక [illegible] ఆ దేశం విషయమై మా కింతో [illegible]. క్రిప్సు ప్రతిపాదనకు భారతీయుల ఆమోదాన్ని పొందటానికి ఏంతో ప్రయత్నించాము. ఆ [illegible] భారతదేశం [illegible]. [illegible] మనం భారతదేశంతో [illegible] కలుపుకోవాలి. భారతీయ మిత్రులను [illegible] కోరతాను. [illegible] అధికారంలోకివస్తే [illegible]

ఈ సమస్యను పరిష్కరించటానికి ప్రయత్నించటంకు నేను సిద్ధంగా ఉన్నా [illegible] (2 వ పేజీ చూడుడు)

ఫ్రాన్సుకుసిరియాలెబనాన్లకూ సమాధానంకుదిరేసూచనలు

ఈజిప్టువర్గాలలో ఆశాభావం

కైరో, మే 23: కైరోలో ఇవ్వాళ ఫ్రాన్సు సిరియా లెబనాన్‌ల మధ్య సమాధానం కుదరవచ్చునన్న ఆశ బహుళం సాక్షాత్కరి స్తోందని రాయిటర్ ప్రత్యేకవిలేఖరి రాశాడు. ఇందుకు ఎన్నో అంశాలు తోడ్పడినాయని. వాటిలో ఈజిప్టు ప్రభుత్వమూ, పత్రికలూ ప్రదర్శించిన దూరదృష్టికూడా ఒకటని కూడా అతను వ్రాశాడు.

అరబ్బు పత్రికలు సిరియా లెబనాన్లకు సంబంధించిన వార్తలను తక్కువగా ప్రచురిస్తున్నవిగాని వ్యాఖ్యలు చేయటం లేదు. బ్రిటిషు పత్రికలు శాంతియుతా పరిష్కారం అవసరమని వ్రాస్తున్నవి. బ్రిటన్ తన దండును ఉపసంహరించుకో వలదన్న వార్త [illegible] సంతోషం కలిగించింది. బ్రిటన్‌కు సిరియా లెబనాన్లలో ఏమీ కోరికలేదని ఇందువల్ల తేలుతోందనీ, [illegible] భావిస్తున్నారు.

బ్రిటిష, అమెరికన్ రాయబారులు పరిణామాలను బాగా పరిశీలిస్తున్నారు. సిరియా రాయబారి ఇవ్వాళ అమెరికా రాయబారిని కలుసుకొన్నాడు.

సిరియాలోని, ఫ్రాన్సు [illegible] రాయబారి నిన్ననే అమ్మాన్‌నుంచి తిరిగి వచ్చి, సిరియా [illegible] ప్రధానిని కలుసుకొని కొన్ని ముఖ్యమైన కాగితాలు ఇచ్చినట్లు తెలిసింది.

డమాస్కస్‌లో సభలూ, ఊరేగింపులూ

డమాస్కస్ పట్టణంలో [illegible] యువకులు [illegible] సభలూ ఊరేగింపులూ జరుపుతున్నారు.

[illegible]

వారికి [illegible] ఇస్తున్నారు. [illegible] మూతపడి ఉన్నాయి.

సిరియాలో [illegible] విద్యార్థులు లెబనాన్, సిరియా దేశాల సహకారాలు పుచ్చుకొని 'కార్యాచరణ సమయం వచ్చింది. మేము సైన్యంలో చేరుతాము' అన్న నినాదాలతో ప్రభుత్వ భవనంవద్ద చేరారు. వివిధ మంత్రులు వారిని ఉద్దేశించి ఉపన్యాసాలు ఇచ్చారు.

సిరియా లెబనాన్ దేశాలు ఫ్రాన్సు కోరిన ప్రత్యేక హక్కులు ఇచ్చినా [illegible] జపాను యుద్ధానికి సరఫరాలు పంపేటందుకు గల మార్గాల [illegible] అరబ్బు రాజ్యాలు [illegible] అంగీకరిస్తే [illegible]

2 వ పేజీ చూడుడు

సవరణ

ది 23-5-45 ... ఆంధ్రపత్రిక ...

గంటలపంచాంగం

పార్థివ సం॥ వైశాఖ శు॥ చతుర్దశి 1945 సం॥ మే 25 శుక్రవారం ... 5-24 ... 11-13 వర్జ్యం 5-21 మొ 8-9 వ.

శు॥ పూర్ణిమ మే 26 శనివారం ... 1-30 వర్జ్యం 5-50 మొ 7-34 వ.

ఆంధ్రపత్రిక

పార్థివ సం॥ వైశాఖ శు॥ చతుర్దశి శుక్రవారము

సిరియా, లెబనాన్

సామ్రాజ్య వాదానికి కొంచెం హాస్యమైన పదం ధర్మకర్తృత్వం. మన స్వత్వములోగాని, కాగ్రెస్ ... ఇప్పుడు ఫ్రెంచి ప్రభుత్వము ... ప్రపంచ సంగ్రామానికి ... సిరియా, లెబనాన్ ...

... అరబ్ రాజ్యాలలో ఇంతటి చైతన్యమున్నా లేదు. ... ఫ్రెంచి ప్రభుత్వము ప్రస్తుతపు సందర్భమున అని వేక గౌరవని సముదుర్కొనలేకపోయినా, ఇతర మిత్రరాజ్యాలు సకాలములో జోక్యము కలిగించుకోక పోయినా ప్రాక్ పశ్చిమముల సంఘర్షణకు అంకురార్పణ జరిగియుంటుంది. చతుర్విధోపాయముల వల్ల సిరియా సమస్య ప్రస్తుతము పరిష్కారమైనా, ముమ్మాటికి ఈ ప్రాజాపత్య పద్ధతి ఫలప్రదముగా, సంతృప్తికరముగా సాగవనడాని కిదే బలమైన నిదర్శనము. ప్రాజాప్రత్య పద్ధతికి స్వస్తి చెప్పవలసిందే అనడానికి మంచి హేతువు.

శాన్ ఫ్రాన్సిస్కోలో తయారైన ధర్మకర్తృత్వ పథకమున్నూ కూడ భూయిష్టముగనే ఉన్నది. ఏదో ఒక రూపమున సామ్రాజ్యవాదమును నిలబెట్టదలచినన్నాళ్లు ప్రపంచ శాంతి అలభ్యము; యుద్ధములు అనివార్యములు. ...

బ్రిటన్‌లో సంకీర్ణ మంత్రి వర్గానికి స్వస్తి

చర్చిల్ రాజీనామా

(1 వ పేజీ తరువాయి)

మాస్టర్ కుప్తా సం?

ఇండియా ఆఫీసు రద్దు

(1-వ పేజీ తరువాయి)

... భారతీయులకు ... అప్పగించాలని నా ఉద్దేశం. ...

పారిశ్రామికాభివృద్ధి కావాలి

జర్మన్ కాన్సెంట్రేషన్ కాంపులతో తుల్యం

బేషరతు స్వాతంత్ర్యం తీర్మానాన్ని ఓటుకు పెట్టలేదు

'అందువల్ల పెద్ద ఒరిగేదేమీలేదు'

బెర్నార్డ్‌షా వ్యాఖ్య

లార్డ్ హైలీ

జపుల్లాఖాన్

జెనీవ్ ప్రకటన ... జఫ్రుల్లాఖాన్ అన్నారు.

అమెరికాలో భిన్నభావాలు

శాన్‌ఫ్రాన్సిస్కో, మే 23: వెవిల్ ప్రకటనపై ఇక్కడి భారత స్వాతంత్ర్యవాదులు భిన్నభావాలు వెలిబుచ్చారు.

డాక్టర్ కృష్ణలాల్ ... ఏమీ వచ్చేలేదు.

పలన సమస్య సంగతేమిటి?

సిరియా సమస్య

(1-వ పేజీ తరువాయి)

డిగోల్ ముఖ్యమైన ప్రకటన చేస్తాడు

అరబ్ రాజ్యాలకు విజ్ఞప్తి

బ్రిటన్ విధానం

హిట్లరు చావడానికి ఇంజెక్షను పుచ్చుకున్నాడు

పారిసు, మే 23: హిట్లరు మేనెల 1 వ తేదీని తన సొంత డాక్టరుచేత తాను చచ్చిపోవుటకు ఇంజక్షను యివ్వవలసినదిగా కోరి అట్టి ప్రాణహరణ ఇంజక్షను పుచ్చుకొని బెర్లిను నగరంలోని ప్రభుత్వ కార్యాలయములోని ఒక గదిలో మరణించాడు. ...

హిమ్లరు ఆచూకీ తెలియలేదు

విదేశాంగ నీతి

1 వ పేజీ తరువాయి

మిత్రరాజ్యాలయెడ వైఖరి

వ్యాపార విషయాలు

భారతదేశముతో బ్రిటను వెంటనే సమాధానపడాలి

ప్రతిష్టంభనాపరిష్కారానికి మద్రాసు మాజీ ప్రధాని రాజగోపాలాచారిగారి సూచన

బొంబాయి, మే 21: యుద్ధానంతరము వరకూ వేచియుండక బ్రిటిష్ భారతనేతలు వెంటనే రాజీపడవలసిన ఆవశ్యకతను శ్రీ రాజగోపాలాచారిగారు "సమాధానము ఎందుకు? ఎట్లు?" అనే చిన్న గ్రంథములో నిరూపించినారు. ఈ గ్రంథం నేడు వెలువడింది.

యుద్ధము పరిసమాప్తి యగువరకు సమాధానము నాపియుంచుట రెండు దేశములకు అత్యంత ప్రమాదకరమని ఆచారిగారు చెప్పుచున్నారు.

ఒకటి, భారతదేశములో ఆవ్యక్తమైన ... ప్రమాదము ... అరాజకత్వము, విప్లవము ... భారతీయులు తమ దృష్టులను నిలుపుచున్నారు. రెండవది, రాబోవు ప్రపంచయుద్ధమునకు ఆసియాఖండము ప్రధానరంగముగాను, ప్రధాన కారణముగాను వుండవచ్చును. ఇట్టి ఆసియాఖండములో ఏవిధముగా జూచినను భారతదేశము ప్రధాన స్థానము నాక్రమించుచున్నది. భారతదేశములో పరిస్థితులు స్థిమితముగా లేకపోయినయెడల ...

[illegible]

— (ఇ. ప్రె.)

రైలుప్రమాదము

12 గురు మరణించిరి

కలకత్తా, మే 22: సోమవారం రాత్రి 10-30 గంటలవేళ ఈస్టిండియన్ రైల్వే హౌరా-బర్ద్వాన్ కార్డులైనులో రైళ్లు ఢీకొనుటవల్ల 12 మంది మరణించిరి. 40 మంది తీవ్రముగా గాయపడిరి. 20 మంది స్వల్పంగా గాయపడిరి. 81 నంబరు పాసింజరు ఎక్స్‌ప్రెసు ... రాంపూరు స్టేషన్ వద్ద ఒక సరుకుబండి పృష్టభాగమునకు కొట్టుకొనెను. గాయపడినవారు హౌరా జనరల్ ఆసుపత్రికి తీసికొనిరాబడిరి, అని ఈస్టిండియన్ రైల్వే జనరల్ మేనేజరు ప్రకటించెను.

83 వ నెంబరు పాసింజరు ఎక్స్‌ప్రెసు రాత్రి 9-3 కు హౌరాలో బయలుదేరెను. 10-30 కు ఈ ప్రమాదము సంభవించెను.

కృష్ణ మీనన్‌గారికి తిరిగి కార్మిక సభ్యత్వం

లండను, మే 21: ఇండియాలీగు కార్యదర్శి వి. కె. కృష్ణమీనన్‌గారిని కార్మిక పక్షములో 1931 చేర్చుకున్నారు. భారతసమస్య విషయంలో కార్మిక కార్యవర్గం 1940 లో ... కాంగ్రెసు మహాత్మగాంధి, పండిట్ నెహ్రూల అభ్యర్థించిన ఈ "సామ్రాజ్య రక్షక యుద్ధాన్ని" ఖండించింది. బ్రిటిషు యుద్ధకృషికి దోహదం చేయకూడదనికూడా నిర్ణయించింది. కాంగ్రెసువారు లందరివలెనే కృష్ణమీనన్‌గారుకూడా గాంధీ, నెహ్రూల వాదము బలపరిచి కార్మికపక్ష సభ్యత్వానికి రాజీనామా ఇచ్చారు. యూరపు యుద్ధం అయిపోయి, కార్మికపక్షమైఖరి మారింది కాబట్టి కృష్ణమీనన్‌గారు తమ పక్షంలో తిరిగి చేరడానికి కార్మిక కార్యవర్గం అంగీకరించింది.

ఎన్నికలలో పోటీచేస్తారు

ఇంకా నిర్ణయంకాలేదు

... మే 22: ఇండియా లీగ్ కార్యదర్శి వి. కె. కృష్ణమీనన్‌గారికి తిరిగి కార్మిక పక్ష సభ్యత్వం లభ్యమైంది. రానున్న పార్లమెంటు ఎన్నికలలో వీరు కార్మికపక్షం తరఫున ఒక నియోజక వర్గంలో పోటీ చేయవచ్చు. ఐతే, స్పష్టమైన నిర్ణయమేదీ ఇంకా జరగలేదని రాయిటర్ ప్రత్యేక విలేఖరి ... 1941 లో కార్మికపక్షం నుంచి రాజీనామా ఇవ్వడానికి పూర్వం మీనన్‌గారు డండీ నియోజక వర్గానికి పార్లమెంటు అభ్యర్థిగా నిలిచారు. భారతసమస్య విషయంలోనే కార్మిక కార్యవర్గంతో మీనన్‌గారికి భేదాభిప్రాయం వచ్చింది. అదే రాజీనామాకు కారణం.

రష్యా జపానుతో యుద్ధంచేస్తే—

చైనా విభాగమవుతుంది

వాషింగ్టన్, మే 22: జపానును ఓడించడానికి రష్యాకూడా యుద్ధరంగంలోకి వచ్చి చైనాను ... చేస్తే, చైనాదేశం రెండు రాజ్యాలుగా చీలిపోతుంది, అని ... అన్నారు.

కారణ మేమంటే, చైనాలో కొంత భాగం కమ్యూనిస్టుల పరిపాలనాధికారంలో ఉంది. ఆ ప్రాంతం అంతా రష్యనుల పక్షం చేరుతుంది. ... చైనా ప్రభుత్వం రష్యాకు ప్రతికూలంగా ఉంటుంది.

జపాను మీద కత్తికట్టి యుద్ధములో నిలిచిన రష్యా ... అమెరికా, ఇంగ్లాండు, రష్యాల అధిపతులు ముగ్గురు ఒకసారి సమావేశమై సాధకబాధకములను చర్చించుట అవసరమని ... అన్నారు.

జపాను విషయమై రష్యనుల మౌనం

మాస్కోలోని ... ఈ విధంగా వ్రాస్తున్నాడు:—

జపానుతో సంబంధించిన ... రష్యన పత్రికలు ... అమెరికను విమానబలమును నౌకాబలమును కొనియాడుతూ రష్యను పత్రికలు వ్రాశాయి. ... భూభాగములను అమెరికావారు బ్రిటిషువారు వశపరచుకొనుచుండగా రష్యా ప్రభుత్వం జాగ్రత్తగా కనిపెట్టి చూస్తూ ఉంటుంది.

స్టాలిను ప్రతాపం

జపాను పొగడ్త

లండన్, మే 22: "... " అనే జపాను పత్రికలో ... రష్యనుల యొక్కయు వారికి నాయకత్వం వహించిన స్టాలిను యొక్కయు గొప్ప సాహసకార్యములను కొనియాడుచు యిలా వ్రాశారు:

జర్మనీతో చేసిన యుద్ధంలో రష్యనులు ఎప్పుడు ఎటువంటి దుష్కర పరిస్థితులను నాటకల్గినా నిరాశ చెందకలేదు ... పరిస్థితులలో, ధైర్యమువిడక పోరాడిరి ... సోవియటు ప్రభుత్వముక్రింద రష్యనులకు నూతన చైతన్యం వచ్చింది. అదిగాక స్టాలిను ... యుద్ధం చాలా విషమస్థితిలో ఉన్నప్పుడు వారిని స్టాలిను స్వయంగా నాయకత్వం వహించి యుద్ధరంగంలో నిలుచబడ్డారు. ప్రజలకు విశ్వాసం పురికొల్పినారు.

శీఘ్రకాలంలో మహత్ సంఘటనలు

సి. రాజగోపాలాచారిగారి అభిప్రాయం

ఆంధ్రపత్రికాప్రతినిధితో సి. ఆర్. ఇంటర్వ్యూ

చెన్నపురి, మే 24: శ్రీ సి. రాజగోపాలాచారిగారిని ఆంధ్రపత్రిక ప్రతినిధి దర్శించగా ఇట్లా చెప్పారు:

నేను మహాబలేశ్వర్‌లో 12 రోజులు చాలా హాయిగా కాలక్షేపం చేశాను. గాంధీజీ ఆరోగ్యం బాగుపడింది. ఆయన బాగా కోలుకున్నారు. నేను ఆయన్ని మార్చటానికి అక్కడికి వెళుతూ ఉంటూ ...

[illegible]

... ఉండగలిగితే అంతకాలం ఉండవలసిందని మామూలుగా నన్ను బలవంతంచేస్తూ ఉంటారాయన. ఆగౌరవం నాకు చేస్తారు. నేను తన దగ్గర ఉండేటప్పుడు మనశ్శాంతి కలుగుతుందని, పుష్టిగూడా వస్తుందని పదేపదే ఆయన నాతో అంటూ ఉంటారు.

ఇక రాజకీయాలను గురించి నా అభిప్రాయాలు ...

[illegible]

పార్లమెంటు ఎన్నికలు

[illegible]

ఆంధ్ర విశ్వవిద్యాలయ పరీక్షా ఫలితాలు

బి. ఏ.

3 వ భాగం-గ్రూప్ 4 హిస్టరీ (మెయిన్) ఎండ్ ఎకనమిక్స్

ఇంకను ఉత్తీర్ణులైనవారు

1 వ తరగతి: 76 మాత్రం.

2 వ తరగతి: 61 272.

3 వ భాగం-గ్రూప్ 5 హిస్టరీ ఎండ్ ఎకనమిక్స్ (మెయిన్)

1 వ తరగతి: 74 466 474 492.

2 వ తరగతి:— 79 80 85 97 102 103 104 106 113 116 300 301 307 310 314 319 321 322 324 325 332 450 452 455 460 461 463 468 475 485 487 536 539 668.

3 వ తరగతి:— 75 78 81 82 86 87 88 89 90 91 95 96 98 99 100 105 107 108 109 110 112 114 115 117 121-A 124 125 297 298 299 304 305 308 311 312 315 316 317 318 323 326 327 328 329 333 449 451 453 456 458 459 462 464 465 467 469 471 481 482 483 484 486 488 489 490 535 537 538 540 542 543 544 545 546 547 548 550 551 552 553 554 555 556 557 559 561 562 564 649 650 651 652 653 654 655 656 657 660 662 664 665 667 669 671.

IIIవ విద్యార్థి ఫలితం రద్దయి పెండేళ్ళ వరకు నిలిపివేయనైనది.

658 661 వ విద్యార్థుల ఫలితాలు నిలుపనైనది.

బి. యస్సి.

ఇంకను ఉత్తీర్ణులైనవారు

2 వ భాగం

1 వ తరగతి: 164 మాత్రం.

2 వ తరగతి: 162 మాత్రం.

బి. కాం.

1 వ భాగం-ఇంగ్లీషు

3 వ తరగతి: 1 2 3 4 6 7 8 9 10 11 12 13 14 16 17 20 21 22 23 24 27 29 32 33 35 36 38 39 40 41 42 43 44 45 46 47 48 54 57 58 60 61 63 64 65 67 68 70 71 72 73 74 75 76 77 78 79 80 82 83 84 85 86 87 88 89 102.

34 వ విద్యార్థి ఫలితం నిలుపు చేయనైనది.

2 వ భాగం హిందీ

1 వ తరగతి: 13 మాత్రం

2 వ తరగతి: 9 43 60 61 63 65 71 84.

3 వ తరగతి: 1 3 6 7 8 10 11 12 14 15 16 18 20 21 22 23 24 25 28 29 30 31 32 36 37 38 39 41 42 44 45 47 49 50 51 54 57 58 62 64 65 67 73 74 75 77 79 80 83 85 86 88 90 91 95 98.

34 వ విద్యార్థి ఫలితం నిలిపియుంచనైనది.

3 వ భాగం

2 వ తరగతి: 8 9 22 23 38 60 63 75.

3 వ తరగతి: 1 2 7 10 11 13 14 15 16 20 21 29 30 31 32 33 35 40 41 43 45 47 49 53 54 55 57 59 61 64 67 71 72 73 78 80 82 84 89 90 91 95 104 110 114 115 125 126 127 128.

34 వ విద్యార్థి ఫలితం నిలుపుచేయనైనది.

బి. ఏ. ఆనర్స్

1 వ భాగం

1 4 5 10 12 13 14 15 17 19 20 21 22 25 27 28 30 31 32 34.

ఇంగ్లీషు

36 33 36.

భాషాంతరీకరణ

7 8 9 11 16 29 38 39 40 41 42 43 45.

2 వ భాగం

బ్రాంచి 2 - ఫిలాసఫీ

2 వ తరగతి: 61, 62 63 64.

బ్రాంచి 3 - హిస్టరీ, ఎకనమిక్స్, పాలిటిక్స్

1 వ తరగతి: 67 68 76 78 81 84.

2 వ తరగతి: 66 69 72 82 83 87.

3వ తరగతి: 65 70 74 75 79 80 86.

బ్రాంచి 6 - తెలుగుభాష, వాఙ్మయము

1 వ తరగతి: 88 89.

బి. యస్. సి. ఆనర్సు

గణితం, ఫిజిక్స్, కెమిస్ట్రీ, జియాలజీ, మెయిన్

1 వ భాగం

94 99 101 102 103 104 109 113 114 115 117.

ఇంగ్లీషు

92 100 105 108 108.

భాషాంతరీకరణ

91 93 95 107 110.

2 వ భాగం

శ్రీ కె. చంద్రమౌళిగారు

కృష్ణాజిల్లా సంచారనిర్ణయం

చెన్నపురి, జూన్ 23: ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు అసెంబ్లీ అధ్యక్షులు శ్రీ కల్లూరు చంద్రమౌళి గారు నిన్న మద్రాసువచ్చారు. జూన్ 1 వ తేదీనుంచి 6 వ తేదీ వాకా కాంగ్రెసు కార్యక్రమ సందర్భంలో కృష్ణాజిల్లాలో పర్యటనం చేస్తారు.

అమృతలూరులో సంఘటనలు

శ్రీ చంద్రమౌళి గారు ... తో నే అమృతలూరులో గతమాసం 23 వ తేదీన కమ్యూనిస్టుల ప్రోత్సాహానికి గురిఅయి జనరల్ ఆస్పత్రిలో చికిత్స పొందుచున్న శ్రీ సరస్వతి వెంకటసుబ్బయ్యగారిని చూచివచ్చి మా ప్రతినిధితో ఇట్లా చెప్పారు: "శ్రీ సరస్వతి వెంకటసుబ్బయ్యగారిని కమ్యూనిస్టులు బరిశలతో జబ్బలో పొడిచారు. ఆ ప్రాంతాన నామిక తోలగించి. గతవారం ఆయన జనరల్ ఆస్పత్రిలో చేరారు. చాలా బాధపడుచున్నారు. కోలుకోవటానికి కొంతకాలం పట్టవచ్చునని వైద్యులంటున్నారు. ఇంత బాధపడుతున్నా ఆయన ఉత్సాహంగా నే ఉన్నారు. కమ్యూనిస్టుల దుండగాలవల్ల అమృతలూరులో గాయపడినవారు మొత్తం ఆరుగురు. నల్గురు కోలుకున్నారు. శ్రీ పెలగోలు సీతారామయ్యగారికి నెత్తిమీద గాయం తగిలింది. ఆయన తెనాలిలో కోలుకుంటున్నారు. తలపోటు ఇంకా తగ్గలేదు."

ఫిజిక్స్ (మెయిన్)

1 వ తరగతి: 128 129 133.

2 వ తరగతి: 125 126 127 130 131 134 145.

3 వ తరగతి: 132 మాత్రం.

జియాలజీ (మెయిన్)

1 వ తరగతి: 147 151.

2 వ తరగతి: 148 149 150 152 153 155 156.

3 వ తరగతి: 154 మాత్రం.

గణితం (సబ్సిడియరీ)

1 వ తరగతి: 135 136 139 140 143 174 175 177.

2 వ తరగతి 137 142 144 172 176.

3 వ తరగతి 138 141.

ఫిజిక్స్ (సబ్సిడియరీ)

1 వ తరగతి 167 మాత్రం

2 వ తరగతి 168 169.

3 వ తరగతి 171 మాత్రం

కెమికల్ టెక్నాలజీ మెయిన్

2 వ భాగం

గణితం

2 వ తరగతి: 181 మాత్రం

3 వ తరగతి: 180 183 184 186 188 204.

ఫిజిక్స్

2 వ తరగతి 181 182 183 184 185 187.

3 వ తరగతి 179 180 186 188.

జనరల్ ఎంజనీరింగ్

2 వ తరగతి 179 181 183 184 188 192.

3 వ తరగతి 178 180 182 185 187.

ఫార్మస్యూటికల్ బాటనీ

3 వ తరగతి 178 182.

2 వ భాగం

కెమికల్ టెక్నాలజీ మెయిన్

1 వ తరగతి 206 మాత్రం.

2 వ తరగతి 205 208.

3 వ తరగతి 210 211.

బి. కాం. ఆనర్స్

1 వ భాగం

237 241 242 244 245 246 247.

ఇంగ్లీషు

240 248.

భాషాంతరీకరణ

238 239 243.

2 వ భాగం.

1 వ తరగతి: 263 మాత్రం.

2 వ తరగతి: 254 256 262.

3 వ తరగతి: 249 250 251 258 257 259 260 264.

యం. కాం.

ప్రిలిమినరీ—సదార్థను.

యం. యస్. సి.

ఎప్లైయిడ్ ఫిజిక్స్ (మొదటిసాలు)

212 213 214 215 216.

మరి: 215 వ విద్యార్థి మిగతాదివేరు అందరూ జర్మన్ భాషాంతరీకరణములో ఉత్తీర్ణులు కావలెను.

ఫిజిక్స్ (రెండవసాలు—పరిశోధన)

224 మాత్రం.

యం. బి. బి. యస్. ఫైనల్

2 వ తరగతి: 155 157 158 160 161 162 167 169 170 171 175 177 178.

... : 159 165 166.

... : 165 166 174.

... : 161 175 181.

... : 158 159 165 181.

... : 165 166 171 175 181.

... : 185 187.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty Street, G. T. Madars.